# చెందు సుబ్బారావు కథ



పదిసంవత్సరాల కితమనుకుంటాను. కృష్ణానందం సమితి ప్రెసిడెంటుగాఎన్నికయ్యాడన్నవార్త ప్రజలు యావన్మందినీ ఆనంద పరిచింది. ఓడిపోయిన పార్టీ మనుషులు కూడా లోలోన సంతోష పడ్డారు.

సరయిన వ్యక్తిగెలిచాడు. ప్రజలకు మేలు జరగుతుంది. అనుకున్నారు.

గత ముప్పయ్యేళ్ళుగా ప్రజాహిత పార్టీకి అధికారం రాలేదు. దానికి నాయకుడైన కృష్ణానందం అహర్నిశలూ అందరి సమస్యలూ నెత్తిన వేసుకుని తిరుగుతుండేవాడు. జైళ్ళూ లాఠీలు తప్ప కుర్చీలు పలకాలు ఆయనెన్నెప్పుడూ పలకరించలేదు. ఖాకీదుస్తులవారి పరామర్శలేతప్ప, తెల్లబట్టల అధికారుల గౌరవం ఎప్పుడూగా పొందలేదు. ఇదిగో...యీనాటికి...ఎంత ఆలస్యమైనదయినా...కృష్ణానందం గార్కి పదవి లభించిందనేసరికి పేదాబిక్కీ పరమానందభరితులయ్యారు.

"మా నాయకుడూ జీపులో వెళతాడు. ఆఫీసు దగ్గర బంట్రోతు వెధవ యిన్నాళ్ళకు కోతిలా ఎగిరిదూకి కారుతలుపు తీస్తాడు. క్లర్కులూ,సూపరిండెంట్లు ఆఫీసులోకి కృష్ణగారు వెళ్ళగానే లేచి నిలబడతారు. ఎన్ని సంవత్సరాలుగానో ప్రజల సమస్యల మీద లోనికిపోతే కృష్ణగార్ని చులకన చేసి మాట్లడతారా. నీకేం తెలుసు పోవయ్యా అంటారా...నీకు దిక్కున్నచోట అప్పీలు చేసుకోమంటారా. ప్రజానాయకుడన్న ఖాతరు లేకుండా అవమానలు చేస్తారా...అమ్మ...బీ...డి...ఓ ...ఇన్నాళ్లకు కృష్ణానందంగారికి లేచి నమస్కారం పెడతావా...ఎంత వాడివి ఎలా దొరికిపోయావు..." అనుకున్నారు ప్రజలు .ముఖ్యంగా కూలీలు రైతులు ...ఉపాధ్యాయులు..!

బీ.డి.ఓ చలపతిరావుకు గుండెలు జారిపోయ్యాయి. గత నాలుగేళ్ళుగా కృష్ణానందంగార్ని ప్రతి సమస్య మీదా ముప్పుతిప్పలు పెట్టాడు. ఏమీ తెలియని అజ్ఞానిలా జమకట్టాడు. అవసరాలు తీర్చకపోగా అన్నింట్లోనూ కృష్ణానందానిదే దోషమని తేల్చి చూపించేవాడు. ఇతడంటూ అడ్డులేకపోతే సమితిలో నెలకు మూడు వానలు కురుస్తాయనీ, పాడిపంటలు వెల్లివిరుస్తాయనీ ...పల్లెకో పాఠశాల వెలసి చదువుల తల్లి విలసిల్లుతుందని ఉపన్యాసాలు చెప్పేవాడు. అప్పటి అధికార పక్షానికి బహుసమర్థుడుగా నమ్మకస్తుడుగా ఆనందం కల్గించేవాడు. తన పరిధిదాటి కర్తవ్యాలు నిర్వహిస్తుండేవాడు.

కృష్ణానందం ఓపిగ్గా ...శాంతంగా...అన్నీ భరించాడు. తన గౌరవం ముఖ్యం కాదు.... ప్రజల పనులు జరగటమే ప్రధానం అని త్రికరణశుద్ధిగా భావించాడు.

కొత్త పరిపాలన ప్రారంభమైంది...!

చలపతిరావు ఆఫీసును గుప్పెట్లో ఉంచుకున్నాడు. ఫైళ్ళు అడ్డంగా తయారుచేస్తున్నాడు. ఆర్థికపరిస్థితి బాలేదనీ , అనివార్య పరిస్థితుల్లో విషయాలు అదుపు తప్పుతున్నాయనీ. సిబ్బంది అస్తవ్యస్తంగా వ్యవహరిస్తున్నారనీ కృష్ణానందాన్ని భయపెడుతున్నాడు. ఏ విషయంమీద నిర్ణయానికి రానీయకుండా వచ్చినా అది కాగితం దాటి కార్యంలోకి వెళ్ళకుండా జాగ్రత్త పడుతున్నాడు...అతి వినయంగా మాత్రం నిలబడి "ఏం చేయమంటారు?" అని ఆజ్ఞకోసం వేచివున్నట్లు అడుగుతున్నాడు... సిబ్బంది క్షేమంకోరేవాడి ఫోజులో...

"కొద్దికాలం చూద్దాం...కానివ్వండి...కొత్త పరిస్థితులకు అలవాటు పడనివ్వండి...అన్నాడు కృష్ణానందం." "తమచిత్తం" అన్నాడు చలపతిరావు....!

ఆరునెలలు గడిచాయి. చలపతిరావు తనతత్వం మార్చుకుంటాడని కొత్త అధికారాన్ని గౌరవిస్తాడనీ, లైనులో పడతాడనీ భావించాడు. బదిలీ చేయించమని తన సలహాదారులు బలవంతపెట్టారు. ఎందుకు చేయించారో కృష్ణానందానికి అర్థంకాలేదు.

"ఇందుకది పరిష్కారంకాదు. ఇక్కడ పనికిరానివాడు ఇంకో చోట పనికిరావటమేమిటి... ఇదేమన్నా అరణ్యమా ...దక్షిణ ధృవమా. ఎందుకు పనిచేయలేడు...చూద్దాం" అని సమాధానమిచ్చాడు.

"ఇన్నాళ్లూ దాళవాపంటకు విత్తనాలు ఒకపక్షం వారికే యిస్తున్నారు. అదీ, మోతుబరి రైతులకిస్తున్నారు. మన వర్గానికేనాడూ యివ్వలేదు... మరి ఈఏడు మీరొచ్చారు...ఆనందించాం...యీవిషయం." అని నసిగారు.

"అలాగే చేద్దాం" అన్నాడు కృష్ణానందం సమితి ఏరియాలోని చిన్నరైతుల లిస్ట్ తయారుచేయించాడు. మొత్తం వంగడాల విల్వలు ఎంతవున్నాయో లెక్కగట్టించాడు. అగ్రికల్చర్ ఇ.డి.ఓ చేత ఒక్కో రైతుకు ఎంతొస్తుందో చూసి వారంరోజుల్లో విత్తనాలు పంపిణీ చెయ్యమని నోట్ పెట్టించాడు.

చలపతిరావుని పిలిచి ఆర్డర్లు పాస్‌చేసి అమలు చేయించమన్నాడు.. "వారంరోజుల్లో అవుతుందా?" కృష్ణానందం అడిగాడు బీ.డి.ఓ.ను.

అయ్యో ..."కాకపోవడానికేముందండీ...రెండ్రోజుల్లో డిస్ట్రిబూషన్ ప్రారంభిద్దాం" అన్నాడు చలపతి అతివినయంగా నవ్వుతూ.

రైతులకు భయంవేసింది...పులి కాయకూరలు భోంచేసినట్లు నక్క నవ్వుతూ మాట్లాడినట్లు. పాము ప్రేమగా పలకరించినట్లు అనిపించింది. ఈ అకాల సత్యవాక్కు విన్నందుకే భయంవేసింది

# ఎవరికోసం?

వాళ్లకు.

తలవంచుకుని బయటకు వెళ్ళారు....!!

కృష్ణానందం జిల్లాపరిషత్ వ్యవహారాల్లో తిరుగుతగా యీవి షయం అయిపోయి ఉంటుందను:న్నాడు. అడగటం మర్చిపోయాడు... రెండువారాలు గడిచిపోయాయి. ఖవాపంటకు విత్తనాలు. పదునుపో కుండా వారుపోయ్యాలి.కాలక్షేపా: మనుగులు అంగీకరించవచ్చుగా వి మట్టే అంగీకరించదు.చలప: రావుని అడిగితే విత్తనాలు ఇంకా అందలేదన్నాడు. ఆర్డర్లు పరిషత్ సెక్రటరీకి వెళ్లవలసి ఉందన్నాడు. ఇతర రైతులు అభ్యంతరాలు చె:సుతున్నందున కలెక్టరుకు రిపోర్టు పంపిస్తున్నాడు...!

చేసేదిలేక మళ్ళీ కృష్ణాన దంగారి దగ్గరకు వెళ్ళారు. కృష్ణా నందం ఆశ్చర్యపోయాడు కోప: వచ్చింది. చలపతిని పిలిపించాడు.

"ఏమయిందీ విషయం?" :నడిగాడు..

"అదే చూస్తున్నామండీ ...! లెక్టరుకు రాయాల్సి వుంటుంది.ఇ తర రైతులు కూడా అడగవచు ను.." చలపతి!

"కలెక్టరు కుదారాయాలన్న: నిర్ణయం తీసుకోవడానికి మీరెవరు? నేను చెప్పినట్లు చెయ్యండి..ఎవ: న్నా అభ్యంతరాలు తెలిపితే సమ ధానం చెప్పవలసింది నేను...ఉద్యో: కమిటీ సంబంధం... రేపు సాయం త్రం లోగా విత్తనాలు పంపిణీ వేయించండి. అన్నట్లు మీ పద్ధతి మార్చుకోండి..నాకుని మాత్రం : న్చటంలేదు!" పెద్దకంఠంతో కృష్ణా నందం.

అంటూ విసురుగా ఆఫీ: నుంచి బయటకొచ్చి జీపెక్కి యింటికి వెళ్ళిపోయాడు.

ఇది జరిగిన మరుసటి రో: నుంచీ కృష్ణానందం మలేరియా వాత పడ్డాడు. ఉన్నట్లుండి హఠా:గా జ్వరంరావటం.. ఓ గంటలో తగ్గిపోవటం జరుగుంతుంది..కద: క అఫీసు పనులు కూడా ఇంటి నుంచే చూస్తున్నాడు.

వచ్చిపోయే జనం రద్దీ ఎ:క్కువైంది. పలకరింపులు, పరామర్శ ల్తోనే ఇల్లంతా హడావిడిగా వుంట:ంది..మరో పదిరోజులు గడిచాయి.

గోనవుడు చెబితే ఏమను:ంటారో అని కొంత చెప్పకపోతే పుణ్యకాలం గడిచిపోతే ఎట్లా :ని కొంత సంశయంతో కొట్టుమి ట్టాడి.. ఎట్టకేలకు ధైర్యంచేసి రై:తులు అముక్క కాస్తా చెప్పారు.

'చలపతిరావును పిలిపించం:' అన్నాడు.


పదినిమిషాల్లో జీపొచ్చింది. :లపతిరావులోని కొచ్చాడు. కృష్ణా నందం ప్రక్కమీద లేచి కూర్చు:న్నాడు..కళ్ళెర్రగావున్నాయి.


' వీళ్ళ విషయం ఏమయి:ం?' అన్నాడు.

' అదే చూస్తున్నానండీ.. రే:పు కలెక్టరు దగ్గరకు వె:తాను..?'




NAAG789




కృష్ణానందం లేచి వణుక్కుంటూ చలపతి దగ్గరగావడిచాడు.

'దేనికి..?' అన్నాడు. చలప రావు ఏదో సర్దుకున్నట్లు.

'ఇతర రైతులు....' చెంప ఛెళు మంది. ఉన్నవాళ్ళంతా అవాక్కయిపోయారు..రక్తం గడ్డకట్టింది. స్తంభాల్లా నిలబడి పోయారు.

'ఎక్కడికి వెళతావ్...కలెక్టర దగ్గరికా..' రెండోసారి చెంప ఛెళ్ళుమంది. చలపతి తూలి క్రింద పడ్డాడు. కాలరు పట్టుకుని లేపాడు కృష్ణానందం.

'విత్తనాలు యివ్వవన్నమాట' విసిరి గోడకేసి వెట్టాడు. గోడ కుతగిలి చలపతి జారగిల పడ్డాడు.

అప్పటికి తేరుకున్న అ యాయులు 'కృష్ణానందంగారూ మీరూరుకోండి. మీరుకూర్చోండి పడుకోండి..మమ్మల్ని క్షమించి మీరు పడుకోవాలి..' బలవంతాన పట్టుకుని కూర్చో బెట్టారు.

'రాస్కెల్..ప్రజల విషయం నీ అమ్మ మొగుడు పొమ్మిస్తున్నట్లు ఫోజుపెడతావేరా..నేను చెపి నా లెక్కలేదురా..' వణికిపోయాడు కృష్ణానందం.

చలపతిని వెనక్కు లాగి బయటకు పంపించారు. జీబెక్కి వెళ్ళిపోయాడు.

పోలీసుకేసు రికార్డయింది.

ఉద్యోగుల ఆత్మాభిమానం దెబ్బతిందని, వెంటనే కృష్ణానందాన్ని డిస్మిస్ చెయ్యాలని, అరెస్టు సి హత్యాప్రయత్నం క్రింద కేసు వడవాలని ఉద్యమంలేవదీసారు. ఉద్యమం సమితి స్థాయినుంచి మెల్లగా జిల్లాకంటుకుంది...నిరవధిక సమ్మె ప్రారంభించారు.

ఉద్యోగులందరూ ఇది అవమానం ...అఘాయిత్యం అని ఖండించారు.. రైతులూ కూలీలు అలా నిలబడిపోయి చూస్తున్నారు.మధ్య ప్రజానీకం అటూ యిటూగా వున్నారు. కలెక్టరు జోక్యం చేసుకుని రాయబారాలు నడిపించాడు.

కృష్ణానందంగారు దుందుడుకు మనిషికాదు..అలాంటివాడు చెయ్యోత్తాడంటే దానికి చలపతి చరిత్ర కారణం అని ఒక అభిప్రాయం మధ్యవాదులు వెల్లడించారు.

నోరులేని రైతుల్ని ఏడిపిస్తున్నాడు. రెండుదెబ్బలు కాదు విలువా చీల్చినా పాపంలేదు అని మరొక అభిప్రాయం.


అధికారుల్ని కొట్టడం తప్పు ...ఏదయినా వుంటే బదిలీలు చేసుకోమనండి...ఇంక్రిమెంట్లు ఆపుకోమనండి...మెమో ఇచ్చుకోమనండి .. ఇలా కొట్టడం ప్రారంభిస్తే సహించేది లేదు ..అని యింకో అభిప్రాయం ఉద్యోగుల నుండి వెల్లడైంది.


దొంగతొత్తుకొడుకు ..రైతులకు వంగడాలివ్వటానికి ఒక్కోవంద రూపాయల లంచమివ్వాలిట. ప్రెసిడెంటు ఆర్డరు వేసినా అమలు పరచడంట... మా బాగా అయ్యింది..అని వేరొక అభిప్రాయం యువకులు, ఆవేశపరులైన కార్యకర్తలూ వెలిబుచ్చారు.

కలెక్టరుగారు అభిప్రాయాలన్నీ సేకరించాడు. ఉద్యోగుల సమ్మె వారంరోజులు దాటుతోంది. పరిపాలన స్థంబించింది..కృష్ణానందంతో మాట్లాడాడు. సుదీర్ఘ చర్చలైన తర్వాత క్షమాపణ చెప్పటానికి కృష్ణానందం అంగీకరించాడు.

"చలపతిని బదిలీ చేసేందుకూ..ఆర్డీవో ఎదుట ఉద్యోగుల సమక్షంలో కృష్ణానందం క్షమాపణ చెప్పేందుకూ ఒప్పందం కుదిరింది.

రైతులంతా హతాశులయ్యారు "మమ్మల్నేడిపించారు. మాకు మేలు జరక్కుండా చూసారు. మీరు తెల్లబట్టలేసుకుని మాకు మట్టి పని అప్పగించారు. ఈపనిలో ఆవగింజంత సాయంచెయ్యమంటే ఆపసోపాలు పడుతున్నారు. మా నాయికుణ్ణి గుడ్డిగవ్వకు కొరగాకుండా చేసారు.. ఈవేళ క్షమాపణ చెప్పిస్తున్నారు.కానివ్వండి...ఎంత కాలం సాగుతుందో.." అని కన్నీళ్ళపర్యంతం అయ్యారు.



ఆవరణలో-

వర్నాపయపాలెం సమితి ( వ్యక్తులైన కె. కృష్ణానందాన్ని, ఆవే
శంలో అనాలోచితంగా వా్క్కిం( అధికారి చలపతిరావుపై చెయ్యిచే
సుకున్నందుకు విచారిస్తున్నాను. కోటి మనిషిపై చూపవలసిన కనీస
మర్యాదను అతిక్రమించినందుక అతని గౌరవాన్ని హీనపరిచినం
దుకు క్షమించవలసిందిగాకోరు( న్నాను."

అనిచెప్పి కృష్ణానందం వే క దిగి వస్తుంటే ఉద్యోగులు విరు
నవ్వుతో గుసగుసలు చెప్పుకో: న్నరు.

మెట్లమీంచి దిగుతోన్న క ష్ణానందానికి చేయి అందించిన రైతు
సోదరుడు ఖోరున ఏడిచాడు.

ప్రజాహిత పార్టీ సభ్యులు సానుభూతి పరులూ కృష్ణానందం
గారి చుట్టూ చేరి వలయంగా నిలబడ్డారు.


కాసేపు మౌనం తాం( నించింది-కృష్ణానందంగారే గొంతు
పెంచి "సోదరులారా -ఇందులో బాధపడవలసిందేంలేదు. తప్పులూ
పవరణలూ అన్నిచోట్లా జరుగు( యి -పశ్చాత్తాపం ప్రకటించడంలో
పరువుపోయేందేమీలేదు. అసలు షయం ఇదికాదు. ఉద్యోగుల ఎడల
సామూహికంగా వాకు తక్కువ అభిప్రాయంలేదు.

మనం ఎవరికోసం తప్పు చేస్తున్నాం-ఏ తప్పు ఎవరికి ఉప
కరిస్తుంది. ఏ సవరణ ఎవరికి సాయం చేస్తుందన్నది ఆలోచించు
కోవాలి. ఉద్యోగులు వేరూ రై( ంగం వెరూ కాదు-అందరం ఒకటే
కాకపోతే ఒకే వర్గానికి చెందు( ం-ఎవరిది స్వార్థం ఎవరిది ప్రజా
హితం అన్నది చూడవలసిన( సి. అది చాలా పెద్దసమస్య. ఆద్య
స్థితో చూపినప్పుడు యావేశ జరిగింది. చాలా చిన్న విషయం
-ఓపిగ్గా పట్టుదలగా శాంతంగా గమ్యంవేపు నడవవలసి ఉంటుంది
-నదండి-" జనం కది ) ఆయనకు దారిచ్చారు...!

## తుది లక్ష్యం

రావి. ఎస్. ప్రసాద్

కలల కుచ్చిళ్ళు విదర...
ఆశల అలల వ కెళ్ళు...
గుండె పొత్తిళ్ళల -
నిరాశా నిస్పృహ ) అలజడుల్ళు!
ఆశయాల అమ పొదిలో
ఆగ్నేయాస్త్రం వ పెలంగా వుంది!
ఆవేశంతో ధనుస్ ) ఎక్కు పెడితే...
విప్లవం అంటార( భయంగా వుంది!
పిరికివాడికి ఆశ మూలెందుకని
కనిరికొట్టొద్దు ఆ ర్యదేవా...
చిలికి చిలికి అ గాలి వానౌతుంది...
చిట్ట చివరికి అ పెను తుఫాను సృష్టిస్తుంది!
అవరోధాల ఆవలి ట్టున-
చెట్టు మీద పాల ట్ట కుడి కన్నే...
నా మది లక్ష్యం!!

NAAG/8 98